శ్రీమజ్జగదీశ్వరాయనమః

శ్రీపురుషాదుల కల్పాంతోపయోగమయిన క్రియయు

పుణ్యకరమయిన క్రియాయుక్తవ్రతవ్యవస్థసహిత

లక్షవత్తివ్రతకల్పము.

అను గ్రంథము.

బృందావననగరనివాసులును శ్రీభ్రమరాంబికా

సమేత మల్లేశ్వర కరుణాకటాక్ష వీక్షణజనిత యజుర్వేద

లుతైత్తిరీయశాఖాధ్యాయులును ఆపస్తంబసూత్ర

కౌండిన్యసగోత్రోద్భవులును అయిన

చల్లా- నాగలింగశాస్త్రిగారి పౌత్రుండగు

లక్ష్మీనృసింహశాస్త్రిగారిచే వ్రాయబడి

తణుకునివాసులగు

బ్రహ్మశ్రీ, చల్లా రామనాథశాస్త్రిగారిచే

పరిష్కరింపబడి


జ్ఞానసూర్యోదయముద్రాక్షరశాలయందు.

శ్రీమదుమామహేశ్వర ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడినది.

[illegible]





శ్రీ ర స్తు.



నూతనగ్రంథములప్రకటన



జగత్ప్రసిద్ధమయినపురాణోక్తకర్మప్రకా

శికగ్రంథములోనివిషయములెవ్వియనగా:

౧	విఘ్నేశ్వరపూజ	౬.	నాందీవిధిః
౨	వరుణపూజా	౭	పునస్సంధానమ్
౩	పుణ్యాహవాచనము	౮	గర్భాధానమ్
౪	కర్మాంగపుణ్యాహ వాచనము	౯	పుంసవనము
		౧౦	సీమంతం
	నాందీప్రయోగము	౧౧	జాతకర్మ

మొదలగు అనేకవిషయములనూ అనేక ధర్మశా
స్త్రములను ఆచారములను- సంప్రదాయములను పరిశీ
లించి బహుశ్రమపడి వ్రాసినగ్రంథముగాని మరియొకటి
గాదు- ఖరీదుబహుసులభము- ఫలమధికముఅనుసామెతె
లదు. ఇట్టిమహాగ్రంథము పురోహితులకును బ్రాహ్మణ
మాత్రులకెల్లరకును పురాణోక్తకర్మావలంబులకును ము
ఖ్యముగ ప్రతియింటనుండదగిన గ్రంథము - వెయ్యి మా
టలు వ్రాయనేల గ్రంథముచూచేతీరవలెను. ర్పు అ పై
యాజ్ఞికులకు ఈ గ్రంథము ఉపబ్రహ్మ వంటిది గ్రం
థము ప్రతిఁ౧కి ౧ ౪ ౦

లక్షవత్తిప్రవతకల్పము తెనుగుకథా
సహితముఈకల్పముయాజ్ఞికులే క
థచెప్పుటకు బహు సులభముగా
నున్నది గ్రంధను ౧కి ౦ ౩ ౦

చిత్రగుప్తావలకల్పము ఇదిన్ని తెనుగు
కథాసహితము ప్రతి ౧కి ౦ ౨ ౬

ఆంధ్రపరతత్వకౌముది అనివేదాం

తగ్రంథము ప్రతి ౧కి ౧ ౦ ౦

త్రికాలజ్ఞప్రతికల్పనము అనిన్ని కథా

సహితము ప్రతి ౧కి ౦ ౧ ౬

సదరుగ్రంథములు కావలయువారు బందరుబచ్చు
పేటలో బ్రహ్మశ్రీ చల్లాలక్ష్మీనృసింహశాస్త్రులవారిపేర
వ్రాసి తెప్పించుకొనవచ్చును. ౧౦౦ పుస్తకములు కొనువా
రికి ౧౦ పుస్తకములు కమీషను ఇయ్యబడును మరియు జవాబు
కోరువారు రిప్లైకార్డువ్రాయవలయును, ❀





శుభమస్తు.

శ్రీహయగ్రీవాయనమః

లక్షవర్తివ్రతకల్పారంభః

శ్లో॥ శుక్లాంబరధరంవిష్ణుం శశివర్ణంచతుర్భుజం।
ప్రసన్నవదనంధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే॥

సర్వేభ్యోమహాజనేభ్యోనమః॥ ఆచమ్య- కేశవ... శ్రీకృష్ణాయనమః॥ ఏవంగుణవిశేషణవిశిష్టాయాం శుభతిథౌ సువాసినీచేదావయోర్దంపత్యోః - విధవాచేన్మమేతి॥ గోత్రవత్యాః- నామధేయవత్యాః । మమ ఆచరిత వ్రతకల్పోక్తసంపూర్ణసకల ఫలావాప్త్యర్థం పూర్వజన్మసం పరోక్షకృతవ్యభిచారాది రహస్యపాపనివృత్త్యర్థం ప్రకాశకృతసమస్తదోషపరిహారార్థం- ధర్మార్థ కామ

మోక్షచతుర్విధఫలపురుషార్థ సిద్ధ్యర్థం శ్రీలక్ష్మీ నారా
యణదేవతాముద్దిశ్య శ్రీలక్ష్మీనారాయణ దేవతా ప్రీత్య
ర్థం లక్షవర్తివ్రతోద్యాపనాఖ్యం కర్మకరిష్యమాణ స్త
దంగత్వేనతదాదౌ శుద్ధ్యర్థం వృద్ధ్యర్థం నాంద్యర్థమభ్యుద
యార్థం చ మహాజనైస్సహ స్వస్తిపుణ్యాహవాచనం కరిష్యే
ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతిపూ
జాం కరిష్యే గణాధిపతిపూజాం పుణ్యాహవాచనం కృత్వా అ
థ ప్రాగ్దేశే గోమయేనానులిప్య రంగవల్ల్యాదిభిరలంకృత్య చ
తుష్కపీఠం నిక్షిప్య। తదుపరి అష్టదళపద్మం లిఖిత్వా- త
తః పీతవస్త్రమాస్తీర్య । తదుపరి పంచప్రస్థపరిమిత తం
డులాన్నిక్షిప్య। తస్మిన్ అష్టదళపద్మం లిఖిత్వా - తత్ర
తామ్రకలశం నిధాయ। తదుపరి నూతనవస్త్రాణి నిధాయ
పునస్సంకల్ప్య - ఏవంగుణ...శుభతిథౌ శ్రీలక్ష్మీ నా
రాయణదేవతాముద్దిశ్య...ప్రీత్యర్థం లక్షవర్తివ్రతోద్యా
పనాంగప్రతిమాశోధనాదికం కరిష్యే॥ శ్లో॥ దధిసర్పి
ర్మధుక్షీరైః। శర్కరారేణుభిస్సహ। ప్రక్షాళనం ప్రకుర్వీ

ప్రతిమాంశోధయేత్తత॥ మంత్రః॥ ఆప్యాయస్వసమే
తుతేవిశ్వతస్సోమ వృష్ణియం భవా వాజస్యసంగథే॥
దధిక్రావ్ణో అకారిషం జిష్ణోరశ్వస్యవాజినః। సురభినో
ముఖాకరత్ప్రణఆయుం షితారిషత్॥ శుక్రమసి జ్యోతిర
తేజోసి దేవో వస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణపవిత్రేణ వసోః
సూర్యస్య రశ్మిభిః॥ మధువాతా ఋతాయతే మధు
క్షరంతిసింధవః। మాధ్వీర్నస్సంత్వోషధీః। మధున
క్తముతోషసిమధుమత్పార్థివగ్ం రజః। మధుద్యౌరస్తునః పి
తా। మధుమాన్నోవనస్పతిర్మధుమాగ్ం అస్తుసూర్యః।
మాధ్వీర్గావోభవంతునః॥ తా... ఉపోజనయ
థాచనః॥ ఇతిపంచామృతేనస్నాపయిత్వా॥ తతశ్శుద్ధో
దకేనప్రక్షాళ్య॥ ఆదౌగణపతిమావాహ్య॥ శ్లో॥ ఉత్తమం
గణనాథస్య॥ వ్రతం సంపత్కరం శుభం। భక్తాభీష్ట ప్రద
స్తస్మాద్ధ్యామేత్తం విఘ్ననాయకం॥ మం॥ గణానాంత్వా...
సాధనం। గణపతిమావాహయామి స్థాపయామి పూజయామి
॥అథపీఠపూజాంకరిష్యే। ప్రాగ్ద్వారే ద్వారశ్రియై నమః

ధాత్రేనమః। విధాత్రేనమః। దక్షిణద్వారేద్వారశ్రీయైన
మః।చండాయనమః। ప్రచండాయనః॥ పశ్చిమద్వారేద్వా
రశ్రియైనమః। జయాయనమః। విజయాయనమః । ఉత్తర
ద్వారేద్వారశ్రియైనమః। బలాయనమః । ప్రబలాయన
మః। మధ్యేచిచ్ఛక్త్యైనమః। మాహేశశక్త్యైనమః। సత్వా
యనమః। రజసేనమః। తమసేనమః। పత్రేభ్యోనమః। పు
ష్పేభ్యోనమః। దళేభ్యోనమః। కేసరేభ్యోనమః। తన్మధ్యే
కర్ణికాయైనమః। తన్మధ్యేదశకళాత్మనే వహ్నిమండలా
యనమః। వహ్నిమండలాధిపతయేబ్రహ్మణేనమః । తన్మ
ధ్యేద్వాదశకలాత్మనే సూర్య మండలాయనమః । సూ
ర్య మండలాధి పతయే విష్ణవేనమః । తన్మధ్యే షోడశక
ళాత్మనే రుద్రాయనమః । షోడశ కళాత్మనేచంద్ర
మండలాధి పతయే రుద్రాయనమః । తన్మధ్యే సా
వర్ణ మంటపాయ నమః । తన్మధ్యే సహస్రదళ
పద్మాయనమః । తన్మధ్యే కల్పవృక్షాయనమః । త
న్మూలేనవరత్నఖచితసింహాసనాయనమః । ప్రధానకల శే

పంచపల్లవాని పంచరత్నానినిక్షిప్య॥ తత్కలశేశ్వేతతం
డులైః పూరయిత్వా । తదుపరి శ్రీలక్ష్మీ నారాయ
ణ ప్రతిమాం నిధాయ । తదుపరిహరిద్రా కుంకుమో
పేతనూతనవస్త్రంనిధాయ ॥ అథమంటపస్య ఈశానది
నారభ్య పునరీశానదిక్ పర్యంతం ప్రాగ్దక్షిణ క్రమేణత్ర
యస్త్రింశత్కలశాన్ సప్రతిమాన్ సవస్త్రాన్ని
ధాయ। శ్లో॥ ఆగచ్ఛదేవదేవేశ లక్ష్మ్యాసహ జనార్దన।
ఇమాంమయాకృతాం పూజాం గృహాణసురపూజిత॥మం॥
నారాయణాయవిద్మహే వాసుదేవాయ ధీమహి తన్నోవి
ష్ణుః ప్రచోదయాత్॥ శ్రీలక్ష్మీ నారాయణంసాంగం ... శ్రీ
లక్ష్మీనారాయణమావాహయామి స్థాపయామిపూజయా
మి॥ ఏవం త్రయస్త్రింశత్కలశాన్ సప్రతిమా నావా
హ్య॥తతః బ్రహ్మమంటపే బ్రహ్మకలశమావాహ్య॥ శ్లో॥
బ్రహ్మాణంరక్తగౌరాంగం। చతుర్వక్త్రం జగత్ప్రభుం।
అక్షస్రకుండికాభీతి। వరపాణిం విచింతయే ॥ మం॥ బ్ర
హ్మదేవానాం...రే ణ॥ బ్రహ్మాణంసాంగం...మి॥ పంచ

(లక్షవర్తివ్రతకల్పము.)

త్స్వాంచపల్లవానినిక్షిప్య॥ తతఃఇంద్రాద్యష్టదిక్పాలకానా
వాహ్య॥ శ్లో॥ ఇంద్రమైరావతారూఢం । వజ్రాయుధధ
రంప్రభుం। పూర్వదిక్పాలకందేవం। సర్వదేవనమస్కృ
తం॥ మం॥ ఇంద్రంవో .. కేవలః॥ ఇంద్రంసాంగం ...
స్థాపయామిపూజయామి॥ *

శ్లో॥ వైశ్వానరంమేషవాహం। స్వధాస్వాహాసమ
న్వితం। ఆవాహయామిదేవేశం। తీవ్రతేజోపభాసితం॥ మం
అగ్నిందూతం ...సుక్రతుం॥ అగ్నింసాంగం ... పూజ
యామి॥ శ్లో॥ దండపాణింయమందేవం। మహిషాస్త్ర
వాహనం। యమునాభ్రాతరంపిత్ర్యా యమమావాహ
యామ్యహం॥ మం॥ యమాయసోమగ్ం ... అరంకృత
యమంసాంగం ... పూజయామి॥ శ్లో॥ రక్షోధిపనమ
రూఢం। నైరృతింఖడ్గపాణినం। ధూమ్రవర్ణం మహాక
యం। భీమమావాహయామ్యహం॥ మం॥ మాషుణఃప
...తృవయాసహ॥నిరృతింసాంగం...పూజయామి॥ శ
హాలితసంప్రభానాథం। మకరారోహణోత్సుకం। ...

పహస్తంవిచిత్రాంగం వరుణంపూజయామ్యహం॥ మం॥ఇమంమేవరుణ .. రాచకే॥వరుణంసాంగం... పూజయామి॥ శ్లో॥ వాయుఃప్రాణంమహావేగం। సర్వలోకసుఖావహం। కృష్ణసారసమారూఢం । వాయుమావాహయామ్యహం॥ మం॥ తవవాయు...వృణీమహే ॥ వాయువ్యంసాంగం...పూజయామి॥ శ్లో॥ కుబేరంగుహ్యకాధీశం। నిధీనామీశ్వరంప్రభుం। అశ్వారూఢంశూలిసఖం। దేవమావాహయామ్యహం॥ మం॥ సోమోధేనుగ్ం— యోదదాసితస్మై ॥ కుబేరంసాంగం ...పూజయామి॥ శ్లో॥ ప్రమథానాంగణైర్యుక్తం। పార్వతీహృదయప్రియం। వృషవాహసమారూఢ మీశమావాహ యామ్యహం॥ మం॥ తమీశానం ... స్వస్తయే॥ ఈశానంసాంగం... పూజయామి॥ శ్లో॥ శుద్ధస్ఫటికసంకాశం। సహస్రాదిత్య వర్చసం। నీలజీమూతసంకాశం। నీలాంజనసమప్రభం॥ మం॥ క్షేత్రస్యపతి ... దృశే॥ క్షేత్రపాలకమావా...మి॥ శ్లో॥ అభీష్టమభయంశీఘ్రం। మనసాచింతయన్నపి॥ పూజయే

ఏకార్యేషుస్వహేతజయసిద్ధయే॥ మం॥ యతఇంద్ర
భయామహే...జహి॥ అథ శంకరమావాహయామిస్థా
మి॥ శ్లో॥ ఊర్ధ్వస్థితంమహాకాయం। అంతరిక్షేమరుత్పథే।
పూజయేద్భక్తియుక్తం। మనోగతవిధాయినం॥ మం॥ ఉ
ర్ధ్వపోషణ హేతోః ఊర్ధ్వపురుషమా___మి॥ శ్లో॥ చిత్రవ
స్త్రాంధరాంసౌమ్యాం। సర్వపస్యాలయాంశుభాం। చింతయే
ద్భక్తిమాన్ భక్త్యా బలయుక్తకరాంబుజాం॥ మం॥ స్యోనా
పృథి...థాః॥ పృథివీమా...మి॥ శ్లో॥ మందిరాదిగృహ
స్థాయై। వాస్తవేపురుషాయవై। సాంగాయ శక్తియుక్తా
య। నమః కళ్యాణహేతవే॥ మం॥ వాస్తోష్పతే...శం ద
తుష్పదే॥ వాస్తుపురుషమా...మి॥ శ్లో॥ బ్రహ్మాణం...వి
చింతయే॥ మం॥ బ్రహ్మ దేవానాం...రేభన్॥ బ్రహ్మా
ణమా ... మి॥ శ్లో॥ మహావిష్ణుంశంఖపద్మసుదర్శనగదా
ధరం॥ ధ్యాయేఽహం నీలగౌరాంగం। పద్మహస్తకమలాశ్రి
తం॥ మం॥ ఇదంవిష్ణు...సురే॥ విష్ణుమా... మి॥ శ్లో॥ కి
రద్యయేనకమతే ధారయంతంస్వలీలయా। హారనూపుర

(లక్షవర్తివ్రతకల్పము.)

యుక్తాం శక్త్యాం కేశవేన మాధ్యహ్నాం॥ మం॥ సక్తుమివ
త ... వాచి॥ లక్ష్మీమా...మి॥

శ్లో॥ జ్వాలామాలావృతం రుద్రం ఉష్ణీషాండలమ
స్తకం। ధ్యాయేత్ షోడశ దశయుతం శక్తిస్వస్తికధారి
ణం॥ మం॥ కద్రుద్రాయ ప్రచేతసే — హ్యా దే॥ రుద్రమా...
॥ శ్లో॥ గౌరీం సువర్ణవర్ణాభాం। స్వర్ణపద్మసువా
సినీం। పాశాంకుశధరాం భూతి। ధరాం శివవల్లభాం॥ మం
రియమాయ—హ్యోమ గౌరీమా...మి॥ తతః మంటప
స్యదక్షిణతః కనకవర్తిసహితకాంస్యపాత్రే దీపారాధ
నం కుర్యాత్॥ దేవస్యోత్తరదిగ్భాగే. లక్షపాత్రయుక్తం ని
యమ॥ పునః ఆచమ్య॥ పూర్వోక్తఏవం గుణ—శుభతిథౌ
మాజన్మనిజన్మాంతరేషుచ సంజాతసమస్తపాతకానాం
విశేషేణ అస్మిన్జన్మని ప్రథమార్తవ దినమారభ్యఏతా
వత్కాలపర్యంతం- ఋతుకాలికస్త్రీయాః యవలోకన ఆ
వలోకరజస్వలాస్పర్శనాది దోషేణ సంపాదిత
మహాపాపనివృత్త్యర్థం కామతోసపిండకాలకృత మైథునా

ది దోష ప్రాయశ్చిత్తార్థం - కాయిక వాచిక మాన
సాన్యతమవ్యభిచార పురుష స్త్రీసంభాషణాదిప్రాయశ్చి
త్తార్థం పాతివ్రత్య ధర్మలోప ప్రాయశ్చిత్తార్థం శ
రీరారోగ్య సిద్ధ్యర్థం సమ సదోష పరిహారార్థం॥
చతుర్విధఫలపురుషార్థసిద్ధ్యర్థం శ్రీలక్ష్మీనారాయణ దేవతా
ముద్దిశ్య — ప్రీత్యర్థం స్కాందపురాణకల్పోక్తప్రకారే
ణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం
కరిష్యే॥ తదంగ కలశారాధనం కరిష్యే॥ శ్లో॥ కలశ
ముఖే విష్ణుః...సమాశ్రితాః॥ వ॥ ఆకలశేషు... రాపజీ
శ్లో॥ గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధింకురు॥ ఆయాంతు।
లక్ష్మీనారాయణ దేవతా పూజార్థం మమ దురితక్షయ కా
రకాః- కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య। దేవ
స్నానంచ సంప్రోక్ష్య। అథప్రాణప్రతిష్ఠాపనం కరిష్యే
శ్లో॥ శిరః శ్రోత్రం తథానాసా మోష్ఠం జింపః
తథైవచ। కంఠం కుక్షించ హృదయం। కటింపాద

ంగళేభ్యః। ఊరూ జానూచ పాదాంతం। తత్త్వన్యాసం
ర్గ్రిశేత్ ॥వ॥ అసునీతే...హ్యాయతే॥ స్థిరోభవ-వర
భవ- సుముఖోభవ- సుప్రసన్నోభవ- స్థిరాసనంకు
॥ అథధ్యానం। శ్లో॥ సహస్రార్కప్రతీకాశం। పద్మప
నిభేక్షణం। కోటికందర్ప లావణ్యం దివ్యమాల్యాంబరా
శం॥లక్ష్మీసమేతం దేవేశం పీతకౌశేయవాససం। స్మిత
క్త్రముదారాంగం ధ్యాయేల్లక్ష్మీపతింహరిం॥ శ్రీలక్ష్మీ
నారాయణాభ్యానమః ధ్యానం సమర్పయామి॥శ్లో॥ఆ
వాహయేజ్జగన్నాథం। లక్ష్మ్యాసహజగత్పతిం। యావ
త్త్వాం పూజయిష్యామి తావత్త్వం సుస్థిరోభవ॥ శ్రీలక్ష్మీ
...నమః॥ ఆవాహనం సమర్పయామి॥శ్లో॥సింహాసనం
హర్దివ్యం హేమరత్నసమన్వితం। మయానివేదితం భక్
త్యా। గృహాణజగతః ప్రభో॥ శ్రీలక్ష్మీనా...నమః॥ సింహా
సనం సమర్పయామి॥శ్లో॥ పాద్యంగృహాణ దేవేశ। గంధపు
ష్పాక్షతైర్యుతం। కరుణాకర దేవేశ। గంగాజలమిదంప్ర
భో॥ శ్రీలక్ష్మీనా...నమః॥ పాద్యంసమర్పయామి॥శ్లో॥అష్ట

ద్రవ్యసమాయుక్తం। స్వర్ణపాత్రస్థితం జలం। గృహా
ణ దేవ సర్వజ్ఞ। సర్వదేవనమస్కృత॥ శ్రీలక్ష్మీనా ...నమః।
అర్ఘ్యం సమర్పయామి॥ శ్లో॥ దేవదేవ జగన్నాథ పురా
ణపురుషోత్తమ మయాదత్తమిదం తోయం। గృహాణాచ
మనం ప్రభో॥ శ్రీలక్ష్మీనా...నమః॥ ఆచమనీయం సమర్పయామి
శ్లో॥ గోక్షీర దధిసంయుక్తం। శర్కరా మధు సం
యుతం। గృహాణ దేవ సర్వజ్ఞ। సర్వగీర్వాణసేవిత॥ శ్రీ
లక్ష్మీనా...నమః। మధుపర్కం సమర్పయామి॥ శ్లో॥ పం
చామృతైః కురుస్నానం। వేదమంత్రైస్సమంయుతం। గృ
హాణ దేవ సర్వజ్ఞ। లక్ష్మ్యాసహ జనార్దన। శ్రీల
నా...నమః॥ పంచామృత స్నానంసమర్పయామి॥ శ్లో॥
నదీనాం చైవసర్వాసా। మానీతంనిర్మలోదకం। స్నాన
స్వీకురు దేవేశ। మయాదత్తం సురేశ్వర॥ శ్రీలక్ష్మీనా
మః॥ శుద్ధోదకస్నానంసమర్పయామి॥ శ్లో॥ వస్త్రయుగ్మం
మయాదత్తం। సుసూక్ష్మం స్వర్ణనిర్మితం। గృహాణ
దేవేశ। సర్వవేదాంతగోచర॥ శ్రీలక్ష్మీనా...నమః॥ వ

స్త్రం సమర్పయామి ॥శ్లో॥ సువర్ణ తంతుభిర్యుక్తం। ...ణాన్నిర్మితంపురా। ఆయుష్యవర్ధనం దివ్యం। దదా్య ...రనాయక॥ శ్రీలక్ష్మినా...నమః। యజ్ఞోపవీతంసమ ...యామి ॥శ్లో॥ శ్రీగంధం చందనాన్మిశ్రం। కర్పూరేణచ ...యుతం। విలేపనంసురశ్రేష్ఠం। తవప్రీత్యైదదామ్య ...॥ శ్రీలక్ష్మినా...నమః॥ శ్రీగంధంసమర్పయామి॥శ్లో॥ ...తాన్ ధవళాన్ దేవ। శాలీయాన్ తండులాన్ శు ...న్। హరిద్రామిశ్రితాన్ తుభ్యం। గృహాణాసురసంహార॥ ...క్ష్మినా...నమః॥ అక్షతాన్ సమర్పయామి ॥శ్లో॥ కరవీ ...జాజిసుమై। శ్చంపకైర్వకుళైశ్శుభైః। శతపత్రై ...కల్హారై। రర్చయేత్పురుషోత్తమ॥ శ్రీలక్ష్మినా...నమః॥ పు ...ంసమర్పయామి॥

(అథాంగపూజా.)

చంచలాయైనమః। పాదౌపూజయామి॥

చపలాయైనమః। గుల్ఫౌ పూజయామి॥

సుపార్శ్వైనమః। పార్ష్ణిపూజయామి॥

దీర్ఘజంఘాయ । జంఘే పూజయామి॥
రంభోరవే॥ ఊరూ పూజయా॥
పురుషోత్తమాయ। కటింపూజయా॥
పద్మనాభాయ। నాభింపూజయా॥
సువక్షసే । వక్షస్థలంపూజయా॥
దీర్ఘబాహవే। బాహూన్ పూజ।
సుకంఠాయ । కంఠంపూజ॥
కేశవాయ। ముఖంపూజ॥
స్మేరవక్త్రాయ । వక్త్రం పూజ॥
సునాసికాయ। నాసికాంపూజ॥
నీలోత్పల శ్యామాయ। నేత్రేపూజ॥
నారసింహాయ । శిరఃపూజ॥
సర్వేశ్వరాయ। సర్వాణ్యంగానిపూజ॥
ఇంద్రాయ। అగ్నయే। యమాయ। నిరృతయే । వరుణాయ। వాయవే। కుబేరాయ। ఈశానాయనమః। *

అథవిష్ణ్వష్టోత్తరశతనామపూజా.

ఓం విష్ణవేనమః ౧
లక్ష్మీపతయేనమః ౨
కృష్ణాయనమః ౩
వైకుంఠాయనమః ౪
గరుడధ్వజాయనమః ౫
పరబ్రహ్మణేనమః ౬
జగన్నాథాయనమః ౭
వాసుదేవాయనమః ౮
త్రివిక్రమాయనమః ౯
దైత్యాంతకాయనమః ౧౦
మధురిపవేనమః ౧౧
తార్క్ష్యవాహనాయనమః ౧౨
సనాతనాయనమః ౧౩
నారాయణాయనమః ౧౪
పద్మనాభాయనమః ౧౫
హృషీకేశాయనమః ౧౬
సుధాప్రదాయనమః ౧౭
మాధవాయనమః ౧౮
పుండరీకాక్షాయనమః ౧౯
స్థితికర్త్రేనమః ౨౦
పరాత్పరాయనమః ౨౧
వనమాలినేనమః ౨౨
యజ్ఞరూపాయనమః ౨౩
చక్రపాణయేనమః ౨౪
గదాధరాయనమః ౨౫
ఉపేంద్రాయనమః ౨౬
కేశవాయనమః ౨౭
హంసాయనమః ౨౮
సముద్రమథనాయనమః ౨౯
హరయేనమః ౩౦
గోవిందాయనమః ౩౧
బ్రహ్మజనకాయనమః ౩౨

కైటభాసుర మర్దనాయన		భార్గవాయన	౫౦
శ్రీధరాయన	౩౪	రామాయన	౫౧
కామజనకాయన	౩౫	హలినేన	౫౨
శేషశాయినేన	౩౬	కల్కినేన	౫౩
చతుర్భుజాయన	౩౭	హయాననాయన	౫౪
పాంచజన్య ధరాయన	౩౮	విశ్వంభరాయన	౫౫
శ్రీమతేన	౩౯	శింశుమారాయ	౫౬
శార్ఙ్గపాణయేనమః	౪౦	శ్రీకరాయ	౫౭
జనార్దనాయన	౪౧	కపిలాయ	౫౮
పీతాంబరధరాయన	౪౨	ధ్రువాయ	౫౯
దేవాయన	౪౩	దత్తాత్రేయాయ	౬౦
సూర్యచంద్ర విలోచనాయ		అచ్యుతాయ	౬౧
మత్స్యరూపాయ	౪౫	అనంతాయ	౬౨
కూర్మతనవేన	౪౬	ముకుందాయ	౬౩
క్రోడరూపాయన	౪౭	ఉదధిమర్దనాయ	౬౪
నృకేసరిణేన	౪౮	ధన్వంతరయే	౬౫
[illegible]	౪౯	శ్రీనివాసాయ	౬౬

ప్రద్యుమ్నాయ ౬౭
పురుషోత్తమాయ ౬౮
శ్రీవత్సకౌస్తుభధరాయ
మురారాతయే ౭౦
అధోక్షజాయ ౭౧
ఋషభాయ ౭౨
మోహినీరూపధారిణే ౭౩
సంకర్షణాయ ౭౪
పృథవే ౭౫
క్షీరాబ్ధిశాయినే ౭౬
భూతాత్మనే ౭౭
అనిరుద్ధాయ ౭౮
భక్తవత్సలాయ ౭౯
నారాయణాయ ౮౦
గజేంద్రవరదాయ ౮౧
త్రిధామ్నే నమః ౮౨
భూతభావనాయనమః ౮౩

శ్వేతద్వీపవాస్తవ్యాయ
సూర్యమండలమధ్యగాయ
సనకాదిమునిధ్యేయాయన
భగవతేనమః ౮౭
శంకరప్రియాయ ౮౮
నీళాకాంతాయ ౮౯
ధరాకాంతాయ ౯౦
వేదాత్మనే ౯౧
బాదరాయణాయ ౯౨
భాగీరథీజన్మభూమి
పాదపద్మాయ ౯౩
సతాంప్రభవే ౯౪
స్వభువే ౯౫
విభవే ౯౬
ఘనశ్యామాయ ౯౭
జగన్మోహనాయ ౯౮
అవ్యయాయ ౯౯

ధ్యానకతారాయ	౧౦౦	భూతభవ్యభవత్ప్రభవేన	
సుంతాత్మనే	౧౦౧	ఆదిదేవాయనమః	౧౦౬
లీలామానుషవిగ్రహాయ		దేవదేవాయ	౧౦౭
మోచకరాయ	౧౦౩	ప్రపన్నజనపరిపాలకాయనమః	
రౌద్రరూపాయ	౧౦౪		

ఇతిక్ష్మ్యష్టోత్తరశతనామపూజాంసమర్పయామి.

అథవిష్ణుసాహస్రనామాదికంయథావిభవంకుర్యాత్॥



శ్లో॥దశాంగగుగ్గులోపేతం। సుగంధంచమనోహరం। ధూపంగృహాణదేవేశ సర్వదేవనమస్కృత॥శ్రీలక్ష్మినా * * నమః॥ధూపమాఘ్రాపయామి॥ శ్లో॥ఘృతవర్తిసమాయుక్తం। వహ్నినాయోజితం ప్రియం। అజ్ఞాననాశనందేవం। గృహాణశ్రీమనోహర॥శ్రీలక్ష్మినా ...నమః॥దీపందర్శయామి॥ ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి॥ శ్లో॥ రాజాన్నం సూపసంయుక్తం। శాకచోష్యసమన్వితం। ఘృతభక్ష్యసమాయుక్తం। నై

వేద్యం ప్రతిగృహ్యతాం॥ శ్రీలక్ష్మ్యై...నమః॥ మ
హానైవేద్యం సమర్పయామి॥ శ్లో॥ అమూనిఫలవర్యాణి।
సంపూర్ణాని సదాశివే। స్థాపితానిపురోభాగే। గృహాణ
జగతఃప్రభో॥ శ్రీలక్ష్మ్యై—నమః॥ నానావిధ ఫలాని
గాటి సమర్పయామి॥ అమృతాపిధానమసి - ఉత్తరా
పోశనం సమర్పయామి॥ హస్తప్రక్షాళనం సమర్పయామి
పాదప్రక్షాళనం సమర్పయామి॥ శుద్ధాచమనీయం సమర్ప
యామి॥ శ్లో॥ పూగీఫలైస్సకర్పూరైః। నాగవల్లీ దళైర్యు
తం। ముక్తాచూర్ణ సమాయుక్తం। తాంబూలం స్వీకురు
ప్రభో॥ శ్రీలక్ష్మ్యై—నమః॥ తాంబూలం సమర్పయా
మి॥ తాంబూలచర్వణానంతరం ఆచమనం సమర్ప॥ శ్లో॥
నీరాజనంగృహాణేదం। పంచవర్తి సమన్వితం। తేజోరా
శిమయం దత్తం। గృహాణత్వం సురేశ్వరి॥ శ్రీలక్ష్మ్యై...
నమః॥ నీరాజనం దర్శయామి॥ నీరాజనానంతరం శుద్ధా
చమనీయం సమర్ప॥ శ్లో॥ మల్లికాజాజికుసుమైశ్చంపకై
స్తులసీదళైః। పుష్పాంజలింప్రదాస్యామి। లక్ష్మ్యైసప్రా


జగత్స్వామినే శ్రీలక్ష్మీనా * నమః॥ మంత్రపుష్పం సమర్ప॥
శ్లో॥ ప్రదక్షిణం కరిష్యామి। సర్వభీతినివారణం। సం
సారసాగరాన్మాం త్వముద్ధరస్వ మహాప్రభో॥ శ్రీలక్ష్మీనా*
నమః॥ ప్రదక్షిణనమస్కారాన్ సమర్ప॥ శ్లో॥ మంత్రహీ
నం క్రియాహీనం। భక్తిహీనం జనార్దన। యత్పూజితం
మయా దేవ। పరిపూర్ణం తదస్తు తే॥ అనయా ధ్యానా
వాహనాదిషోడశోపచారపూజయా భగవాన్ సర్వాత్మక
శ్రీలక్ష్మీనారాయణ స్సుప్రీతో వరదో భవతు॥ అనేనవ్ర
తకల్పోక్తసంపూర్ణ సకలఫలావాప్తిరస్తు॥ అనన్య- వ
ంగునా... శోభనే శ్రీలక్ష్మీనారాయణ దేవతాముద్దిశ్య
ప్రీత్యర్థం॥ లక్షవత్తివ్రత ఉద్యాపనాంగ అర్ఘ్యప్రదా
నం కరిష్యే॥ శ్లో॥ సహస్రార్కప్రకాశాయ। సహస్ర
కరసేనమః। ఇదమర్ఘ్యం మయాదత్తం। సంగృహాణ జ
నార్దన॥ శ్రీలక్ష్మీనా... నమః। ఇదమర్ఘ్యం సమర్ప॥
ద్వాదశార్ఘ్యాని దద్యాత్॥ అనేన... భవతు॥ శ్లో॥

త్రివిక్రమాయదేవాయ। వాసుదేవాయవిష్ణవే। సర్వాప్తఫలార్ఘ్యంతు। వ్రతోక్తఫలదోభవ। ఇతిపుష్పాంజలిః॥

ఇతిపూజావిధానం

సంపూర్ణం





శ్రీరస్తు.

అథగోదానం



ఆచమ్య॥ ఏవంగుణ * శుభతిథౌ గోత్రవత్యాః నామధేయవత్యాః శ్రీలక్ష్మీనారాయణదేవతా ముద్దిశ్య * ప్రీత్యర్థేన కల్పోక్తప్రకారేణ లక్షవర్తివ్రతోద్యాపనాంగవ్రతసాంగతాసిద్ధ్యర్థం గోదానంకరిష్యే॥ ప్రతిగ్రహీతారం బ్రాహ్మణమభ్యర్చ్య॥ సోమహాస్త ప్రయోపస్య బ్రాహ్మణస్య ఇదమిదమాసనం॥ఉభాభ్యాంనమఃపాద్యం

శ్లో॥ నమోస్త్వనంతాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షిశిరోరుబాహవే। సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే। సహస్రకోటియుగధారిణే నమః॥ ఇతి పాదప్రక్షాళ్య॥ అయం వో గచ్ఛ॥ అలంకారార్థాన్ ఇమే అక్షతాః॥ సర్వాలంకారాదీన్ సమర్పయామి॥ అథ గోపూజాం కరిష్యే॥ గో దేవతాభ్యో నమః ధ్యానమావాహనాదిషోడశోపచారపూజాం సమర్ప్య. శ్లో॥ యజ్ఞసాధనభూతాయా విశ్వస్యాఘప్రణాశినీ। విశ్వరూపధరో దేవః। ప్రీయతామనయా గవా॥ గవామంగేషు తిష్ఠంతి భువనాని చతుర్దశ। యస్మాత్తస్మాచ్ఛివం మే స్యాదిహలోకే పరత్ర చ॥ ఇత్యుక్త్వా॥ అస్మై బ్రాహ్మణాయ శ్రీమహావిష్ణు స్వరూపాయ యజుశ్శాఖాధ్యాయినే...గోత్రాయ * శర్మణే శ్రీమహావిష్ణుప్రీత్యర్థం। శ్రీమాన్... అహం స్వర్ణశృంగాం రౌప్యఖురాం। తామ్రపృష్ఠాం కాంస్యదోహనాం। వస్త్రాలంకారసంయుతాం। పయస్వినీమిమాం గాం సవత్సాం సదక్షిణాకాం సతాంబూలాం శ్రీమహావిష్ణుప్రీతిం కామయ

మానః తుభ్యమహం సంప్రదదే నమము॥ ఇత్యుదకపూర్వం
దద్యాత్॥ మం॥ దేవస్యత్వా సవితుః ప్రసవే । అశ్వినో
ర్బాహుభ్యామ్। పూష్ణోహస్తాభ్యాం ప్రతిగృహ్ణామి॥ రాజా
త్వా వరుణో నయతు దేవి దక్షిణే రుద్రాయగామ్। తేనా
మృతత్వమశ్యాం। వయోదాత్రే। మయో మహ్యమస్తు ప్రతి
గ్రహీత్రే॥ క ఇదం కస్మా అదాత్। కామః కామాయ। కా
మోదాతా। కామః ప్రతిగ్రహీతా । కామగ్ం సముద్ర
మావిశ। కామేన త్వా ప్రతిగృహ్ణామి। కామైతత్తే। ఏషాతే
కామదక్షిణా। ఉత్తానస్త్వాంగిరసః ప్రతిగృహ్ణాతు ఇతిగృ
హ్ణీయాత్॥ గోదాన సాద్గుణ్యార్థం దక్షిణాం తుభ్యమహం
సంప్రదదే నమము॥ ఇతి దక్షిణాం దద్యాత్ ॥ తదంగ దశదా
నానికరిష్యే। పురోక్తమేవ బ్రాహ్మణావస్థ్యచ్ఛ॥ శ్లో॥ గ
వామంగేషు తిష్ఠతి భువనాని చతుర్దశ। యస్మాత్తస్మాచ్ఛి
వం మేస్యాదతశ్శాంతింప్రయచ్ఛమే॥ ఇతి గోదానం దద్యా
త్॥ తతో భూదానం—

శ్లో॥ సర్వసస్యాశ్రయా భూమిర్వరాహేణ


ముద్ధృత్య । అనంతపుణ్యఫలదా అతశ్శాంతిం ప్రయచ్ఛమే ।
అథ తిలదానం ॥ తిలాః పాపహరా నిత్యం విష్ణోర్దేహ సముద్
ద్భవా । పాపం హరంతి మే ప్రమాతశ్శాంతిం ప్రయచ్ఛ
మే ॥ అథ హిరణ్యదానం ॥ హిరణ్యగర్భగర్భస్థం హేమబీ
జం విభావసోః । అనంతపుణ్యఫలదమతశ్శాంతిం ప్రయచ్ఛ
మే ॥ అథ ఆజ్యదానం ॥ కామధేనోస్సముద్భూతం । సర్వక్రి
తుషు సంస్థితం । దేవానామాజ్యమాహారమతశ్శాంతిం ప్ర
యచ్ఛమే ॥ అథ వస్త్రదానం ॥ శీతవాతోష్ణసంత్రాణం ల
జ్జాయా రక్షణం పరం । దేహాలంకరణం వస్త్రమతశ్శాంతిం
ప్రయచ్ఛమే ॥ అథ ధాన్యదానం ॥ ధాన్యం కరోషి దాతార
మిహలోకే పరత్ర చ । యస్మాత్తస్మాచ్ఛివం మే స్యాదతశ్శాం
తిం ప్రయచ్ఛమే ॥ అథ గుడదానం ॥ ఇక్షుకాండ సముద్భూ
తో గుడో మధువిరాజితః । యస్మాత్తస్మాచ్ఛివం మే స్యాదత
శ్శాంతిం ప్రయచ్ఛమే ॥ అథ రజితదానం ॥ పితృప్రీతికరం నిత్యం
హి । రౌప్యం చంద్రసముద్యుతే । స్వధాదానాదిహాముత్ర
శ్రేయస్స్యాద్రజితం మమ ॥ అథ లవణదానం ॥ రసానా

మత్రికే శ్రీస్తుంలవణంచలవర్ధనం। యస్మాత్తస్మాచ్ఛివంమే స్యాదతశ్శాంతిం ప్రయచ్ఛమే॥ దశదానశ్లోకః। గోభూతిలహిరణ్యాజ్యవాసోధాన్యగుడానిచ।రౌప్యంలవణమిత్యాహుర్దశదానాః ప్రకీర్తితాః॥ ఏవంగుణ—శుభతిథౌ-శ్రీలక్ష్మీనారాయణదేవతాముద్దిశ్య—ప్రీత్యర్థం లఘువతిజావ్రతోద్యాపనాంగ వ్రతసాంగసిద్ధ్యర్థం మమసమస్తపాపక్షయార్థం షోడశమహాదానానికరిష్యే॥ పూర్వోక్తమేవ బ్రాహ్మణ మభ్యర్చ్య॥ షోడశమహాదానైః పృథక్ పృథక్॥

కన్యాదానమంత్రః॥ త్రైలోక్యపావనం దివ్యం।విష్ణూనాంముక్తిదాయకం। మహాపాపక్షయకరం। కన్యాదానంమహాఫలం॥ తవప్రీతికరం దేవవ్రతసాద్గుణ్య సిద్ధయే॥ ఇతి కన్యాదానాది మహాదానేన భగవాన్ త్సర్వాత్మకః ప్రీయతాం॥ ఏతత్ఫలం శ్రీలక్ష్మీనారాయణార్పణమస్తు॥

ఇతి గోదానాది విధానః

సమాప్తః॥



శ్రీరస్తు.

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.



అథకథాప్రారంభః



శ్లో॥ వ్యాసంవసిష్ఠనప్తారం శక్తేః పౌత్రమకల్మషం।
పరాశరాత్మజం వందే శుకతాతంతపోనిధిం॥ వ్యాసా॥
విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే। నమోవైబ్రహ్మ
నిధయే వాసిష్ఠాయ నమోనమః॥

శ్లో॥ సుపుణ్యేనైమిశారణ్యే నానాద్రుమలతాయు
తే। శస్త్రస్థితామహాభాగాః పుణ్యాబ్రహ్మర్షిసత్తమా॥

తాత్పర్యము॥ మిక్కిలిపవిత్రమయిన అనేకవృక్షములనో డనుతీగెలతోడను కూడుకొన్నటువంటి నైమిశవను ప్రసిద్ధికెక్కిన అరణ్యమందు మహానుభావులును పుణ్యాత్ములనగు

శౌనకాదిమహామునులు నివసించియున్నవారయిరి. ✻

శ్లో॥ ఆగతం చ మహాభాగం । వేదశాస్త్రార్థకోవిదం । వ్యాసశిష్యం పురాణజ్ఞం । పూజయిత్వా యథావిధి ॥ ఊచుః ప్రాంజలయస్సర్వే ప్రసాదోత్ఫుల్లితప్రభాః ॥ ✻

తా॥ తపస్సుచేత ప్రకాశింపబడిన తేజస్సుకలిగినట్టువంటి ఆశౌనకాది మహామునులు తమాశ్రమమునకు వచ్చినట్టువంటియున్ను వేదశాస్త్రములయొక్క అర్థములను బాగా తెలుసుకొన్నట్టువంటియున్ను అష్టాదశ పురాణములను తెలిసినట్టువంటియున్ను వ్యాస మహర్షికి శిష్యుడయినట్టువంటి సూతుని శాస్త్రోక్తప్రకారముగ పూజించి దోసిలిచేసికొని ఒకవాక్యమును పలికిరి॥ ✻

ఋషయః ఊచుః ॥ శ్లో॥ నారీణాంగోప్య పాపానాం రజస్సంపర్కజాని వా। తేషాం ముక్తిప్రదం గుహ్యం వ్రతం బ్రూహి మహామతే॥ ✻

తా॥ ఓ సూతుడ! లోకమందు రహస్యములయిన పాపములుగల స్త్రీలకు రజస్సంపర్కమువలన గలుగు పాపము

లతాసేకములున్నవి- ఆస్త్రీలు ఆపాపములవలన విముక్
లయిముక్తిబొందుటకు తగినట్టియునురహస్యమయినట్టి
తమైనయిన ఈవ్రతముకలదానిని చెప్పుమా॥

సూతఉవాచ॥ శ్లో॥ సాధుపృష్టంమహాభాగ ।
స్త్రీణాంపృష్టప్రసాదరం । తదిదానీంప్రవక్ష్యామి శృణుధ్వం
మునిపుంగవాః॥

తా॥ ఓ మునులారా మీరడిగిన ప్రశ్నకి-మి
బాగుగనున్నది- మీరునన్నదేనినిగూర్చిఅడిగినారో దానిని
చెప్పుచున్నాను వినుడీ॥

శ్లో॥ పురాకైలాసశిఖరే హేమప్రాసాదసత్తమే
రత్నసింహాసనాసీనం శంభుంనత్వామవ్యయం॥ పార్వతీ
భక్తిసంయుక్తా ఇదంవచనమబ్రవీత్॥

తా॥ పూర్వముకైలాసపర్వతమంతు సువర్ణవి
కారమయిన మేడమీదరత్నఖచితమగు సింహాసనమందుకూ
ర్చున్నటువంటిన్ని శాశ్వతుడయినటువంటిసాంబమూర్తి

గాచిపార్వతీదేవి మిక్కిలిభక్తితో గూడుకొన్నదగుచు
చెప్పబోవుప్రకారము ఒక వాక్యముపలికెను।

పార్వత్యువాచ॥ శ్లో॥ దేవదేవజగన్నాథ నమస్తే
కరుణాకర। నమస్తేస్తు సురాధ్యక్ష మయివాత్సల్య మస్తి
తే॥ నారీణాంగోప్యపాపానాం పాపానివివిధానిచ।
రవాపాదిజంపాపం భర్తృనిష్ఠురభాషణాత్॥ భ్రూణ
హత్యాదిజంపాపంగర్భఘాతాదిజంతథా। పరవస్త్రాది
హరణం రజస్స్పర్శజంతథా॥ అసత్యవచనాత్పాపం
నానావిషయకామనాత్। పతిశ్వశుర వాక్యవామనాద
రజంతథా॥ పతివంచనజంపాపమన్యద్బహువిధంభవేత్॥

తా॥ సమస్తదేవతలకు దేవుడవయినటువంటిన్ని
సమస్తలోకములకు ప్రభువైనటువంటిన్ని కరుణకుస్థాన
భూతుడవయినటువంటిన్ని సమస్త దేవతులకనియామ
కుడవైనటువంటి ఓ సాంబమూర్తీ - నాయందుమీకు దయ
యున్నట్టయితే చెప్పుము, లోకములందు రహస్య కృతములయిన
పాపముగలస్త్రీలయొక్క పాపములు అనేక విధములుగా

(లక్షవర్తి వ్రతకల్పము.)

స్త్రీ- స్త్రీలు పరగృహమందు నివసించియుండుట వలన గినపాపమును- భర్తతోడ కలహముగా మట్లాడుట నకలిగినపాపమును శిశుహత్యచేతకలిగిన పాపమును- భ్రూణపాపముచేతకలిగిన పాపమును- పరపురుషునికోరుట లనకలిగినపాపమును . వాకిటనుండి అన్యపురుషుల గన్న ంచినపాపమును- అబద్ధమాడినపాపమును - నానావిధ ములగుభోగములనుకోరుటవలన కలిగినపాపమును పెనిమి టిని అత్తమామలను — అమర్యాదచేసినపాపమును పెనిమి టినివంచనజేసినపాపమును ఇవిమొదలయిన అనేక విధము లయిన పాపములున్న కలిగియున్నవి॥ *

శ్లో॥ సుందరంపురుషంద్ృష్ట్వా భ్రాతరం పితరం తథా। యోనిద్రవతినారీణాం తేజస్స్వన్నాత్ ఘృతంయథా॥ తా॥ సౌందర్యవంతుడగుపురుషుని గాని తోడబుట్టినవానినిగాని తండ్రినిగాని జూచిన యెడల స్త్రీలయొక్క యోని అగ్నిస్పర్శచే నేయివలెనే ద్రవిం *

శ్లో॥ గర్భవిచ్ఛేదకరణాత్ పంతి భేదాత్తథైవచ॥ కవిక్రయతః పాకద్రవ్యస్యాపహారాత్తథా । పాపాని విధాన్యాసాం పంతిలోకేవహామతే । తస్మాత్తాసాంగతి స్త్రీకథంముక్తిధవిష్యతి॥ *

తా॥ ఓ సాంబమూర్తీ- మరియును గర్భవిచ్ఛేద చేయుటచేతను- పంక్తిభేదము చేయుటచేతను- అన్నవి యము చేయుటచేతను- పాకద్రవ్యములనువారించుటచే ను స్త్రీలకు అనేకపాపములుకలిగియున్నవి ఆహేతువు లన వారికి మంచిలోకములులేవు వారికి ముక్తియెట్లుక గును?

శ్లో॥ క్రూరత్వాపిశునత్వంచనిర్దయత్వంచ సాహ సం। లోలుపత్వంకృతఘ్నత్వం చేత్కథంతాసాంహిసద్గతిః॥ కేనోపాయేన దేవేశమయివాత్సల్యమస్తిచేత్ । వదశీఘ్రంమ హాదేవముక్తిర్న ఖవతికేనవా॥ *

తా॥ సమస్తదేవతలకుప్రభువయినసాంబమూర్తీ! ఘ క్రోధమును దుర్మార్గత్వమును దయలేక పో

(లక్షవత్తివ్రతకల్పము)

పుట్టియును. అతిసాహసమును గృహపశు పుత్రమిత్రా దులయందు ఆసక్తియును కలిగియుండెనేని వారికి ముక్తియెట్లు కలుగును (కలుగనేరదు) కనుక నాయందు తమకు గ్రేపనున్నయెడల ఏయుపాయము చేత వారికి ముక్తి కలుగునో దానిని శీఘ్రముగా జెప్పుండి॥

శ్లో॥ పార్వత్యావచనంశ్రుత్వా సర్వేషాం ముక్తి దాయకం। ఉవాచ సస్మితం వాక్యం సర్వలోకనమస్కృతః॥

తా॥ సమస్తలోకముల చేతను నమస్కరింపబడిన సాంబమూర్తి- పార్వతీదేవి యొక్క వాక్యమును విని సకల స్త్రీలకు మోక్షమిచ్చునట్టి వాక్యమును చిరునవ్వుతో పలికెను.

ఈశ్వర ఉవాచ ॥ శ్లో॥ సాధుచోక్తం త్వయాభద్రే స్త్రీణాం లోకోపయుజ్యతే। వ్రతమస్తి శుభే లోకే సర్వసంపత్ప్రదాయకం॥

తా॥ మంగళప్రదురాలయిన పార్వతీదేవి నీవడిగిన మాటమిక్కిలి యుక్తముగానున్నది స్త్రీలకు పుణ్యలోకము

[illegible] ...లకు యీలోక

మందుసర్వసంపదలనుఇచ్చునట్టిదియును పరలోకమందుస
ర్వసుఖములనుఇచ్చునట్టిదియునునగు నొకవ్రతముగలదు.

పార్వత్యువాచ ॥శ్లో॥ కేనచాదౌపురాచీర్ణం। మ
ర్త్యలోకేప్రకాశితం కింమంత్రైఃపూజ్యతే దేవ।కింపుష్పైః
కింఫలంభవేత్॥ కానిమంత్రాణి దేవేశ।వ్రతస్యాస్య మహా
మతే। ఉద్యాపనవిధానంచ। త్వయావాచ్యం దయానిధే।
బ్రూహిసర్వంసురాధ్యక్ష। వ్రతకానామ దేవతా॥ తా॥
ఓసాంబమూర్తీ! ఈవ్రతము మొట్టమొదట ఎవరిచేతప్రకా
శింపబడిమర్త్యలోకమందు వ్యాపింపబడినది? ఈవ్రతాధి
దేవతఎవరు? ఈవ్రతోక్తస్థాపనమున ఏమంత్రములచే ఏపుష్ప
ములచేతపూజింపవలెను, ఈవ్రతము చేసినందువలన గలు
గుఫలమేమి? ఏమంత్రములచేతపూజింపవలెను? ఉద్యాప
న చేయువిధమెట్లాగు? ఇవియంతయుదయాకర స్థానక్షేమ
తేజవయినసాంబమూర్తీ చెప్పుము.

ఈశ్వర ఉవాచ। శ్లో॥ శృణుదేవిప్రవక్ష్యామి। సు
హృద్గర్భ్యాతమంశుభం।అనామానేనమన్త్రేణ। సాంగ

ణాంచవిశేషతః। పుత్రపౌత్రధనైశ్వర్యదాయకం సర్వసాధనం। లక్షవత్తీవ్రతంనామ సర్వకామఫలప్రదం । లక్షవత్తీవ్రతంలోకే యానారీకురుతే ముదా। లక్షజన్మార్జితంపాపం తత్ క్షణాద్వినశ్యతి॥

తా॥ పార్వతీదేవి! వినుమా- మిక్కిలి రహస్యమయినదిన్ని, శుభప్రదమయినదిన్ని, అనాయాసముగా సామాన్యముగా పురుషులకును విశేషముగా స్త్రీలకును, పుత్రులనుమనుమలను ధనమును ప్రభుత్వమును కలుగజేయునట్టిదియును సర్వకార్యములకుసాధనమైనట్టియును సమస్తకోరికలను ఇచ్చునట్టిదియును, లక్షవత్తీవ్రతమను ప్రసిద్ధిగల ఒకవ్రతముకలదు. ఈవ్రతమును ఏస్త్రీసంతోషముతో జేయుచున్నదో ఆస్త్రీయొక్క లక్ష జన్మములయందు చేయబడిన పాపరాశి యంతయు తక్షణమందే నశించుచున్నది. ❀

శ్లో॥ వ్రతస్యాస్య క్రమంవక్ష్యే శృణుపార్వతిసాంప్రతం-। ఆషాఢస్యాసితే పక్షే దశమ్యాంనియతో వ్రతీ। ఏక

పారంభనుంజీతవిష్ణోః ప్రీత్యైశుభానసే ప్రాతరుత్థా యనిత్యాత్ ఏకాదశ్యాంపాతంద్రితః॥ ఆహ్నికంతు తతఃకృ త్వావ్రతీసంతుష్టమానసః। దేవదేవజగన్నాథలక్ష్మ్యైన హజగత్పతే। తవప్రీతికరందివ్యం లక్షవర్తివ్రతంహరే। కరిష్యే౽హంజగన్నాథఅనుజ్ఞాందాతుమర్హసి॥ నిర్విఘ్నం కురుదేవేశ। దేవదేవరమాపతే। సంకల్పమేవంకృత్వా దౌవ్రతమేతదుపక్రమేత్॥

తా॥ ఓపార్వతీదేవి। ఈలక్షవర్తి వ్రతమును చే యునట్టిక్రమమును చెప్పుచున్నానువినుము, ఈవ్రతముచే యువాడునియమముగలవాడై ఆషాఢశుద్ధ దశమియందు విష్ణుప్రీతికొరకుఏకభుక్తముచేసి- మరునాడుఏకాదశియం దు ఉషఃకాలమందులేచి నిత్యకర్మచేసికొని సంతోషము తోగూడుకొన్నమనస్సుగలవాడగుచు- సమస్తలోకము లకునాథుడవైనట్టిశ్రీవిష్ణుమూర్తీ మీకుసంతోషకరమయి నదియును దివ్యమయినదియునునగు లక్షవర్తివ్రతమును చేసెదను, మీరువారికి ఆజ్ఞనుదయచేసి యీవ్రతమునకు

విఘ్నము లేకుండ అనుగ్రహించవలెనని విఘ్నధ్యానము
జేయవలెను.

శ్లో॥ మూఢాదిదోషరహితే అఖండాయాం తిథౌ
వ్రతీ। ఆషాఢస్యసితేపక్షే ఏకాదశ్యాముపక్రమేత్॥ ఉప
వాసవ్రతాసీనా। పతిభుక్త్యాదనస్పృహః। వర్తేయాం లక్షసం
ఖ్యాం కా[illegible]క్రమం। కార్తికే శుక్లపక్షే
ఏకాదశ్యాం సమాపయేత్॥ ద్వాదశ్యాం కారయేద్దేవి
[illegible] బ్రాహ్మణ భోజనం। [illegible]
[illegible]
[illegible]
[illegible]॥

తా॥ మూఢాదిదోషములు లేకుండిన అఖండతిథి
[illegible]యును ఆషాఢశుద్ధఏకాదశియందు ఈవ్రత ప్రా
రంభము చేసి- నియమములుగలవాడగుచు ఉపవాసాది వ్రత
ములుచేసి కార్తీకశుద్ధఏకాదశీదినమందు పూజాముగు
[illegible] - బ్రాహ్మ[illegible]

రులుపోఁగొనుస్వర్గంబు సముత్తుం[illegible]ండి[illegible] ఓ
పార్వతీదేవి యీలక్ష్మీపారాధనము [illegible] ద్విజవర
కు పత్రిదినమును యీలక్ష[illegible] లనేక [illegible] ఒసిగి
పారాధనము చేసిన ఇతర [illegible]
లచేతను- కర్పూరనీరాజన [illegible] నారాయణము
తెలిసికొను [illegible]. ❋

శ్లో॥ సువాసినీనాం [illegible] త్రైవ
నః। గోహత్యాదైవ పాపాని [illegible]। ప్రాణ
చిత్తమహాపాని [illegible] బ్రహ్మావే
న సర్వేషాం [illegible] సిద్ధితం। కో [illegible] నామ
గమ్యాగమకోటయః। [illegible] దీపా
నామపలోకతః॥ ❋

తా॥ శ్రీమహారాజ్ఞియగు పార్వతీదేవి - సువా
సినీస్త్రీలయొక్కయును పినవా[illegible]యును - ర
హస్యకృతములగుపాపములను బ్రా[illegible]ములకు పాపము
[illegible] శక్యము

గాని పాపములును ఇవియన్నియును లక్షవత్తి వ్రత ప్రభా
వముచేత నశించుచున్నవి నిశ్చయము. మరియును కోట్లకొ
రబడి బ్రహ్మహత్యాదోషములును - అగమ్యాగమనదోషము
లును లక్షవత్తిదీపారాధనములను కొన్ని చూచుటచేతనే నశ
లఁపెట్టబడుచున్నవి. *

పార్వత్యువాచ॥ శ్లో॥ పూర్వం కేయా కృతంచైత
ద్వ్రతం శంకర మేవద । తత్సర్వం శ్రోతుమిచ్ఛామి కృ
పాస్తి యది తేనఘ॥ *

తా॥ పాపరహితుడవయిన సాంబమూర్తీ! నా
యందు తమకు దయయున్నయెడల యీ లక్షవత్తి వ్రతము
పూర్వము ఎవరిచేత చేయబడినదో చెప్పండి॥ *

ఈశ్వర ఉవాచ॥ శ్లో॥ ఇతిహాసం ప్రవక్ష్యామి స
ర్వపాపహరం శుభం । ఆర్యావర్తే పురా కాచిద్వైశ్య
భార్యా శుభాహ్వయా । తస్యాను సంగ శూద్రో భూ

తా॥ సమస్తపాపములను పోఁగొట్టునట్టి ఇతిహాస మును చెప్పుచున్నాను వినుము - పూర్వమందు ఆర్యావ ర్త దేశమందు లక్షణయను పేరుగల ఒకానొక వేశ్యాస్త్రీ కలదు- దానికి పిన్నవయస్సువాఁడై నట్టియును- మిక్కిలి బలముగలవాఁడును - దాసుఁడను పేరుగల ఒకానొక విటుఁడుగలఁడు॥ *

శ్లో॥ సాలక్షణాబుుతుస్నాతాస్థితా గోదావరీత టే। అవిదూరేవదర్శాథబ్రాహ్మణీంమృతభర్తృకాం॥

తా॥ ఆలక్షణబుుతుమతియై గోదావరీతీరమందు న్న జైనసమీపమందుచనిపోయిన పెనిమిటిని ముందుంచుకొని రోదనము చేయుచున్న బ్రాహ్మణుని యొక్క చిన్న దానినిజూచెను. *

శ్లో॥ బాల్యేవైధవ్యదోషేణ రుదంతీంకరుణీమివ। మృతంపతిం పురఃస్థాప్యబంధుభిః పరివారితాం। విలపం

తా॥ బాల్యమందు వైధవ్యదోషముచేత స్పృశుఁడై
నపతినిముండగా డంపకొని బంధువులచేతచుట్టుకొనబడి వ
వ్రాకాంగనవలెనేమక్కలి యేడ్చుచున్న అచిన్నదాసిదగ్గ
రకు అలక్షణ వెడలిన దాయెను,

శ్లో॥ ధరతీభువి కాయేన ముహుర్ఘూర్ణంతీముహో
బహు। దృష్ట్వాసాలక్షణా వాక్యంస్వభుజంగము వాదహ॥

తా॥ భూమియందు బడిపొరలుచున్నట్టియు మా
టిమాటికివక్షస్థలమంటు బాదుకొనుచున్న అచిన్నదాసిని
చూచి అలక్షణ తనవిటుఁడగు దాసునితో నొకవాక్యము
నుబలికెను.

శ్లో॥ కులజానాంచ నారీణాంచ శేయమతిదారుణా।
పరవశ్యంచ నారీణాం దుఃఖమామరణాంతికం॥

తా॥ కులస్త్రీలకు గలుగు దారుణమయిన దశయి
దిగదా. స్త్రీలకు మరణపర్యంతము పరాధీనమయియుం

శ్లో॥ మృతాపత్యాచవైధవ్యం తత్రైవాపుత్రతా స్త్రియాం। అసహ్యమేతత్త్రితయం వైధవ్యంతత్రచోత్తరం॥

ఓ దాసుఁడ! సంతానము లేకపోవుటయును వైధవ్యముకలుగుటయుమిక్కిలి సహింపశక్యముకానిది-దీనిలో వైధవ్యదుఃఖము మిక్కిలికష్టతరము. *

శ్లో। బాలేయంశోచ్యతేనిత్యం కస్యేదంకర్మణఃఫలం। నివర్త్యతేవాకేనేదం కోవాశక్తోత్రదానవః॥ *

తా॥ ఈచిన్నదిబాల్యమునందే వయిధవ్యము బొంది యీవిధముగా దుఃఖించుటకు కారణమైన పూర్వజన్మకర్మమును ఎవరు తెలిసికొనుచున్నారో ఎవరు యీకష్టదశనుమళ్లించగలరో వారిఁజెప్పుమా॥ *

శ్లో॥ ఉవాచదాసనామాసౌ భుజంగశ్చశుభంవచః। శృణుభద్రేప్రవక్ష్యామి సప్తాష్టాపురావ్రజాః। దేహినాంచైవలోకానాం హితార్థంవ్రతకోవిదాః। శాస్త్రజ్ఞానాత్స్వభావాచ్చ శీలినంచపురాకృతం। జానంతితే

తా॥ దాసుఁడను పేరుగల విటుఁడు శుభమయిన వా క్యమును పలికెను- ఓశుభప్రదురాలవయిన లక్షణ చెప్పదు న్నానువినుము- సమస్త ప్రాణులకును సమస్త లోకులకు నుహితముకలుగ జేయునిమిత్తము - బ్రహ్మదేవునిచేత వే దవేత్తలయిన బ్రాహ్మణులు సృజింపబడిరి - వారు శా స్త్రజ్ఞానముచేతను స్వభావముచేతను ప్రాణులయొక్క పూర్వజన్మమందు చేయబడిన కర్మఫలవిశేషములను తెలుసు కొనుచున్నారు ఇతరులకు చెప్పుచున్నారు. *

శ్లో॥ భుజంగవచనంశ్రుత్వా తథాహితివసాఖ్రునః తత్రాగతం మహావృద్ధం వేదశాస్త్రార్థకోవిదం। యాజకం నామవిప్రేం [illegible] తమవభాస [illegible]। [illegible]ప్రచ్ఛేదం ద యార్ధీనాత్యక్తకౌతుకమానసా॥

తా॥ ఆలక్షణ, దాసునియొక్క వాక్యమును వి నీవుచెప్పినమాటయుక్తమైనదేయనిపలికి ఆగోదావరీ న [illegible] నారణామయి వచ్చినటువంటిన్ని మిక్కిలిపెద్దవా[illegible]

గగనదెలిసినట్టువంటిన్ని మిక్కిలిప్రకాశించుచున్నసూర్యుని
వలెవున్నట్టువంటిన్ని యాజకుడను ప్రసిద్ధుడగు బ్రాహ్మణ
శ్రేష్ఠ నిజూచిదయాధీనురాలయి సంతోషములేని మనస్సు
గలదైఒకవాక్యముపలికెను.

లక్షణోవాచ। శ్లో॥ మునేత్వహందురాచారా
కులటాలక్షణాభిధా। తథాపితేదయాపాత్రంపృచ్ఛంతీం
మాంవదప్రభో॥ ❀

తా॥ ఓమునిశ్రేష్ఠుడ- నేను లక్షణయను పేరుగ
లదానను- వేశ్యనుదురాచారముగలదానను- అయిననుమి
మ్ముక్కుడదయకుపాత్రభూతురాలనయి అడుగుచున్నాను
చెప్పండి॥ ❀

శ్లో॥ సాధూనాం సమచిత్తానాం జనాస్సర్వే స
మాశ్రుని। దుర్గంధోవాసుగంధోవా యథావాయోస్స
మోభవేత్॥ ❀

తా॥ వాయువునకుదుర్గంధమైనను సుగంధమయి
[illegible]

గానేసమభావనుగల సత్పురుషులకు - సమస్తజనులు ఎక్కువతక్కువలులేక సమానముగానే తోచుచుందురు.

శ్లో॥ మునేనశ్రేయం నారీణాం: కృతయ్యాతీనదుష్ప వః। కర్మణాజాయతే కేనకేనవా స్యాత్పతక్షనం। యేతద్వి స్తార్య మేవిద్వన్ కృపయా వదమునే॥

తా॥ ఓమునిశ్రేష్ఠుడ - స్త్రీలకు మహాపవిత్రమైన యీవైధవ్యవశమిక్కిలిసహింపనశక్యముగానిదిఘోరవ్యజ న్మయుంమజేయబడి। యేకర్మచేత ఈయవస్థవారికి సంప్రాప్తమగుచున్నదో దేనిచే యేకర్మచే ఈవైధవ్యదోషము పోవుచున్నదో మహానుభావుడవగు ఓ బ్రాహ్మణశ్రేష్ఠుడ ఇదియంతయువిస్తరించిచెప్పుము.

శ్లో॥ లక్షణావచనం శ్రుత్వా యాజకో వాక్యమబ్రవీత్। దైవేకర్మణి పిత్ర్యేచ నాస్త్రీణాం కేషాంచిత్ స్థితాః। అకస్మాదజసాదోషాత్ స్పృష్ట్వాభాండాన్యస్య - రాః। అజ్ఞానాద్వాభయాద్వాపి ॥ శ్లో॥ నాశక్యబిత్ స్త్రీయః

తా॥ అప్పుడు యాజకుడను బ్రాహ్మణుడు లక్ష
వత్తి వాక్యమును విని ఇట్లని పలికెను- ఓ లక్షణ- స్త్రీల
పితృకార్యములయందు పాకము జేయుచున్నవారయి
తొత్తుగా బయటనున్నవారిగుడు కుండలు మొదలుగాగ-
ఉపకరణములను స్పృశించిన వారగను అజ్ఞానమువ
ను గాని భయమువలనను గాని- కామము వలనను గాని
ని తెలియజేయక పాకములు మొదలయినవి చేయు
ందురు - అందువలన సత్కర్మ లన్నియు చెడిపో
చుండును.

శ్లో॥ క్రియాలోప కరాహ్యేతాః పాపాదస్మా
న్యయాత్। దశామిమాం ప్రాప్నువంతి సర్వా అపిన
శయః। బాల్యేపియౌవనేవాపి వార్ధక్యేవాకదాచన॥

తా॥ సత్కర్మములను దూషింపజేయునట్టి యీ
ులు నివారింపశక్యముగాని యీపాపమువలన బాల్య
ందుగాని యౌవనమందుగాని ముసలి తనమందుగాని
వె నవందశ నుపొందునవారు

శ్లో॥ తత్రయాతుదురాచారా పరాన్నే వాఞ్ఛిణాం
క్షతి। శ్వశ్రూశ్వపతిబంధూనాంనిత్యంవాచాసు దుఃఖదా॥
యేతత్పాప యుతానారీ యాదూష యతిసత్క్రియాః।
బాల్యేవైధవ్యమాప్నోతి సానారీనాత్రసంశయః॥ యా
చానుకూల్యరహితా పతిసమ్యేషు సర్వదా। బాల్యేవైధ
వ్యమాపన్నా రతిహీనాభవత్యలం। సర్వేషామపి వైధ
వ్యనిదానంపూర్వసంభవం। శాంతింతస్యప్రవక్ష్యామి కర్మ
ణోపిచలక్షణే॥

తా॥ వారియందు యేస్త్రీ దుష్టమయిన ఆచార
ముగలదగుచు యెల్లప్పుడు పరపురుషులనే గోరుచున్నదై నిరం
తరమును అత్తమామలకును పెనిమిటికిని బంధువులకును కఠి
నవాక్యముల చేత దుఃఖము కలుగ జేయుచున్నదో ఆస్త్రీయు
ను, మరియును ఏస్త్రీ రజస్సంబంధమయిన దోషముతో కూ
డుకొన్నదయి సత్కర్మలను పాడుచేయుచుండునదో ఆస్త్రీ
యును. బాల్యమందు వైధవ్యమును పొందుచున్నారు సంశ

కిఁజేయవలసిన ఉపచారాది ధర్మముల యందు ప్రతికూ
ముగలదైయుండునో అచిన్నది బాల్యమందే వైధవ్యము
బొందినదై పెనిమిటివలని సౌఖ్యమును బొందనిది అవు
న్నది, సమస్తమయిన స్త్రీలయొక్క వైధవ్యమునకు
ూలకారణము రజస్సంపర్క దోషము- ఆరజోదోషము
కుతగినశాంతిని చెప్పుచున్నానువినుము,

శ్లో॥ ఋషిపంచమీవ్రతం సమ్యక్కర్తవ్యం పాపను
త్తయే। పాపంగచ్ఛతినారీణామితి వేదవిదోవిదుః॥

తా॥ ఈ రజస్సంబంధమయిన పాపము పోవుట
రకులఋషిపంచమీ వ్రతము లెస్సగా జేయు వలెను- యీవ్ర
ము జేసినందువలన స్త్రీలయొక్క పాపమంతయు నశించి
వునని వేదవేత్తలు చెప్పుచున్నారు,

శ్లో॥ పూర్ణశూర్పంసువాసిన్యా దాపయేచ్ఛమ
స్వైతా।మూలాదశేషం వ్రజతిరజోదోషం నసంశయః॥

తా॥ యీవ్రతము చేయునప్పుడు సువాశినిలకు
ర్ణమయిన మూసివాయనమును ఇచ్చినట్లయితే

రజోదోషము సమూలముగ అంతయు నశించుచున్నది,

శ్లో॥ నిర్మూలంతు వ్రజత్యాశు లక్షవతీ వ్రతేకృతే। రజసోత్థం మహాత్పాపం నారీణాంతు న సంశయః॥

తా॥ లక్షవతీవ్రతము చేయబడ్డదగుచుండగా స్త్రీలయొక్క రజస్సంబంధమయిన మహా పాపమంతయు నిర్మూలమయిపోవుచున్నది॥

శ్లో॥ ఇతితద్వచనంశ్రుత్వా పునః సంప్రచ్ఛలక్షణా। మనసా శంకితా భూత్వా సాదరం మునిపుంగవ॥

తా॥ ఆలక్షణయనునది రాజకుని యొక్క యీవాక్యమును విని మనస్సులో సందేహించుచున్నదయి ఆదరముతో గూడు కొన్నట్టుగా ఆ మునిశ్రేష్ఠునితో ఒక వాక్యమును బలికినదామెన.

శ్లో॥ సాధుసాధు మహాభాగ చిత్తంమే భయవిహ్వలం। లక్షవతీవ్రతస్యాస్య విధానంకీదృశంవద। కస్మిన్కాలే ప్రకర్తవ్యం కస్యవాతత్సమర్పణం। ఉద్యాప

తా॥ మహానుభావుండగు ముని శ్రేష్ఠుడ మీరు సెలవి
చ్చవదిమి క్కిలి బాగుగనున్నది నామనస్సు భయము చేత
మిక్కిలి తొందరపడుచున్నది - ఈలక్షవర్తీ వ్రతము యె
ట్లు చేయదగిన క్రమము యెట్లు యీవ్రతము యిప్పుడు చే
యవలెను- పూజయొక్క ఫలము ఏదేవతకు అర్పణము చే
యవలెను- ఉద్యాపనము యేలాగు చేయవలెను-యీల
క్షవర్తీ వ్రతము చేసినందువలనగలుగు ఫలమేమి- నాయం
దు దయవుంచి చెప్పండి;

శ్లో॥ తయాపృష్టోయాజకోపి లోకానాం హిత
కామ్యయా । వక్తుం ప్రచక్రమేతస్యా లక్షవర్తీ వ్ర
తం శుభం॥

తా॥ యాజకుడను బ్రాహ్మణశ్రేష్ఠుడు ఆలక్షణ
యను వేశ్యాస్త్రీ చేత అడుగబడినవాడయినప్పటికి- సమస్త
లోకములకు హితము కావలెనను కోరిక చేత ఇహపరము
లయందు శుభముగలుగ జేయునట్టి లక్షవర్తీవ్రతమును చె

యాజకః॥ శ్లో॥ వాసుదేవేప్రసుప్తేతు చాతుర్మా
స్యాంవిశేషతః। ఆషాఢేశుక్లపక్షేతు ఏకాదశ్యాంసమా
రభేత్। కార్తికేమాసిచేతుర్యా। ద్వ్రితంమంగళదా
యకం। సహస్రగుణితందత్తేఫలంమోక్షదమవ్యయం॥

తా॥ చాతుర్మాస్యలయందు ఆషాఢశుద్ధఏకాద
శియందు నారాయణమూర్తి వటపత్రమందు శయనించి
యున్నవాఁడగుచుండగా నీవ్రతము ప్రారంభించి కార్తిక
శుద్ధఏకాదశియందు సద్గతిని కలుగజేయునీలక్షవర్తివ్రత
మును జేసినయెడల వేయిరెట్లుఫలమును ఇచ్చుచున్నది.

శ్లో॥ మాఘాదిపంచమాసేషు పౌషమాసంవినా
కృతం। లక్షవర్తివ్రతందివ్యంసర్వపాపనికృంతనః॥ *

తా॥ మాఘమాసము మొదలుకొని అయిదుమాస
ములయందుపుష్యమాసమువినాగానుయీలక్షవర్తివ్రత
ము జేసినట్లయితేసర్వపాపములనునశింపఁజేయును,

శ్లో॥ ఉద్యాపన విధింవక్ష్యే సర్వదాం సర్వహా

ప్రాశయేత్॥

ఓలక్షణా! యీలక్షవత్తీ వ్రతమునకు- సమస్త సంపదలను ఇచ్చునట్టి సమస్తమయినవారిని మోహింపజేయునట్టి ఉద్యాపనక్రమమును చెప్పుచున్నాను వినుము- వ్రతము జేయుమనుజుండు ప్రాతఃకాలస్నానము జేసినిత్యకృత్యములను నెఱవేర్చి-పంచగవ్యప్రాశన జేసి,

శ్లో॥ పుణ్యాహవాచనంకృత్వా ఆచార్యంవరయేత్తతః। ఋత్విగ్భి ర్బ్రాహ్మణై స్సార్ధం కుర్యా త్తర్పణమంజసా॥

తా॥ తరువాత పుణ్యాహవాచనము జేసి ఋత్విక్కులగు బ్రాహ్మణులతో గూడకొని తర్పణము చేయవలెను,

శ్లో॥ అక్షతైశ్చ యవైర్వాపి లక్ష్మీనారాయణం ప్రతి। దశాంశతః ప్రకుర్వీత వర్తీనాం తర్పణం బుధః॥

తా॥ విద్వాంసుడగుమనుజుండు లక్షవత్తులయొ

తను - దావటేతను - పాలచేతను - లక్ష్మీనారాయణ మూర్తినిగూర్చి తర్పణము చేయవలెను, *

శ్లో॥ తర్పణస్య దశాంశేన హోమం కుర్యాద్యథావిధి । తర్పణోక్తేన మంత్రేణ పాయసం చ ఘృతాన్వితం॥ *

తా॥ తర్పణసంఖ్యయందు దశాంశ సంఖ్యచేత అనగా వేయింటిచేత నారాయణ గాయత్రిమంత్రముచేత పరమాన్నమును ఘృతమును కలిపి హోమము చేయవలెను. *

శ్లో॥ సాయంకాలేతు సంప్రాప్తే శుచిర్భూత్వా సమాహితః । గోమయే నానులిప్యాథ । చతురశ్రం తు మండలం॥

తా॥ వ్రతముజేయువాడు ప్రదోషకాలమందు శుచిగలవాడగుచు నేకాగ్రచిత్తముగలవాడయి నాలుగుమూలలుగలిగిన వేదికనుగోమయముతో అలికి, *

శోభితం। వితానమిత్యున్నతైస్త్సైః కదళీకాణ్డై స్సుశోభితం
తన్మధ్యే వస్త్రమాస్తీర్య తండులాన్ప్రస్థపంచకాన్।తన్మ
ధ్యే కలశందివ్యం పంచపల్లవశోభితం।

తా॥ ఆవేదికయొక్క మధ్యమందు యెనిమిది దళ
ములుగలిగి పటువంటిన్ని అయిదు వర్ణములచేత ప్రకా
శింపబడుచున్న పద్మమునిలిపి దానిమీఁద గడలచేత చాం
దినిగట్టి దానియొక్క మధ్యమందు దివ్యవస్త్రమును పరచి అ
యిదు కుంచములు బియ్యము పోసి ఆబియ్యము యొక్క మ
ధ్యమందు అయిదుపల్లవములచేత ప్రకాశింపబడుచున్న
దివ్యమయిన యొకకలశమును స్థాపించి, *

శ్లో॥ వస్త్రోపరిన్యసేద్దేవం లక్ష్మీనారాయణం వి
భుం।బ్రహ్మాణః కలశంవస్త్రేనిక్షిప్తేంమలో పరిత్రయ
త్రింశత్సుశోభాఢ్యాన్ కలశాన్ విన్యసేత్తతః। *

తా॥ ఆవస్త్రముపైని లక్ష్మీనారాయణప్రతిమను
నుంచి బ్రహ్మకలశమును వుంచి ఆతండులరాసిపై ముప్ప-

లనుప్రతిమలనున్ను స్థాపించి ఇంద్రాద్యష్ట దిక్పాలకులను సహితము ఆవాహనము చేసి.

శ్లో॥ నిక్షిప్య పంచరత్నాని పంచకోమలపల్లవాన్
ప్రతిమాశోధనం కృత్వా నిక్షిప్య కలశోపరి। ప్రాణప్రతిష్ఠాంమర్చ్యేత షోడశైరుపచారకైః। యామే యామే తు పూజాంచ కుర్యాజ్జాగరణంనిశి॥ *

తా॥ ప్రధానకలశముమీద అయిదురత్నములను మృదువైన అయిదుపల్లవములను వుంచి ప్రతిమాశోధనములను చేసికల్పోక్తప్రకారముగ ప్రతియామమందును షోడశోపచారముల చేత లక్ష్మీనారాయణమూర్తిని పూజచేసి రాత్రియంతయు జాగరణము జేయవలెను, *

కిం॥ శ్లో॥ త్రింశత్ఫలం కాంస్యపాత్రం గోఘృతేనప్రపూరితం। సువర్ణవర్తిసంయుక్తం రాజితేనాభిశోభితం। కార్పాసవర్తినాసమ్యక్ సంయుతం దీపముత్తమం। దేవస్య పురతః స్థాప్య యామే యామే చ పూజయేత్॥

పలవునేయిపోసిబంగారపువత్తినిన్ని దూదివత్తినిన్నిఅం టించి యీమంటపమునకు ముందుగా దీపారాధనజేసి ప్రతియామమందు క్రమముదప్పక పూజచేసి,

శ్లో॥ నృత్తగీతాదివాద్యైశ్చ పురాణశ్రవణేనచ సద్గోష్ఠీవేదఘోషైశ్చ కుర్యాజ్జాగరణంనిశి॥ పరేహ్ని ప్రాతరుత్థాయకుర్యాద్వైదంతధావనం । నద్యాంస్నాత్వా ద్విజవరైః ప్రవిశేత్ గృహముత్తమం *

తా॥ నృత్తగీతవాద్యములచేతనుపురాణశ్రవణము చేతను సత్పురుషులయొక్క గోష్ఠిచేతను వేదనాదముల చేతనురాత్రిజాగరణముజేసి మరునాడు ప్రాతఃకాలమం దులేచి దంతధావనాది కృత్యములనుదీర్చి నదిలోస్నాన ముజేసి బ్రాహ్మణులయొక్క స్వస్తివాచనములతోగూడ గృహమునప్రవేశించవలెను.

శ్లో॥ ఆచార్యశ్చాగ్నిమాదాయ హోమంకృత్వా హవిర్ఘృతం। పూర్వోక్తాహుతించ జుహుయాన్మనుసా-

నాదిభిః క్షమార్పణంచకుర్వీతస్తోత్రైర్నానావిధైరపి॥

తా॥ ఆచార్యుడు అగ్నిస్థాపన జేసి యథావిధిగా హవిస్సును ఘృతమును హోమము జేసి- పూర్ణాహుతి జేసిన మస్కారప్రదక్షిణములను జేసి తిరిగి ధూపదీపనైవేద్యముల చేత పునఃపూజ జేసి నానావిధ స్తోత్రముల జేత క్షమార్పణము చేయవలెను. *

శ్లో॥ ఆచార్యాయసదారాయదరిద్రాయకుటుంబినే। శ్రుతిజ్ఞాయస్మృతిజ్ఞాయశాంతాయచసుశీలినే। సవస్త్రమంటపందద్యాద్వ్రతీభక్తిసమన్వితః॥

తా॥ భార్యతో కూడుకొన్నట్టిదియు దరిద్రుడయినట్టియు- కుటుంబవంతుడయినట్టియు - శృతిస్మృతులను తెలిసినట్టియు శాంతుండయినట్టియు మంచి స్వభావముగల ఆచార్యునికొరకు వస్త్రసహితమయినమంటపమును ఇవ్వవలయును॥ *

శ్లో॥ ఆచార్యం వేదవిదుషం। వస్త్రాభరణసంయు

హారిణీం చింత్య మనసా ప్రతిమాం వస్త్రసంయుతాం । కాం
స్యపాత్రం సదీపంచ గాం సవత్సాం పయస్వినీం । స్వర్ణశృం
గీం రౌప్యఖురాం । కాంస్యదోహనభాజనాం । సవస్త్రా
లంకృతాం గాంచ ఆచార్యాయ సమర్పయేచ । సఫలాం దక్షి
ణాం దద్యాద్విత్తశాఠ్యం న కారయేత్ ॥

తా॥ వేదవిదుడయినట్టియును - వస్త్రాభరణముల
తోడ గూడుకొన్నట్టియును గంధ పుష్పాక్షతాదులుచేత
ఒప్పుచున్నట్టియును ఆచార్యుని లక్ష్మీనారాయణమూర్తిగాని
గామనస్సుచేత భావించి వస్త్రముతో గూడుకొనిన బంగా
రపు ప్రతిమను దీపముతో గూడుకొనిన కాంస్యపాత్రదాన
మును - దూడతో గూడుకొన్నట్టియును పాలు ఇచ్చునట్టి
యును - బంగారపు కొమ్ములును వెండి డెక్కలునుగలిగినట్టి
యును - పాలు పిదుకుటకు కంచుగిన్నె కలిగినట్టియు - వస్త్రా
దులచేత అలంకరింపబడినదియగు శ్రేష్ఠమగు గోవును దా
నము జేసి ఫలముతో గూడుకొనిన దక్షిణను ఇవ్వవలెను - వి

శ్లో॥ బ్రహ్మణః కలశందద్యాత్ ఋత్విజశ్చప్రపూజయేత్ । తేనైవపూజాం కుర్యాచ్చ బ్రాహ్మణానాంస్వశక్తితః। ఋత్విగ్భిస్సహావిప్రైశ్చబంధుభి ర్భోజయేత్తతః॥

తా॥ ఆచార్యునికొరకు బ్రహ్మకలశమునుయిచ్చి మిగిలిన కలశములు ఋత్విక్కులను బూజచేసి తర్వాత స్వశక్త్యాను సారముగ బ్రాహ్మణ పూజచేసి ఋత్విక్కులతోడను బ్రాహ్మణులతోడనుబంధువుల తోడను గూడుకొని భోజనము జేయవలెను.

శ్లో॥ వర్తిసంఖ్యా దశాంశం తర్పణం కారయేత్సుధీః । తద్దశాంశంతు జుహుయా ద్దశాంశంవిప్రభోజనం॥

తా॥ లక్షవత్తులయొక్క సంఖ్యలోపదవయంశముతర్పణము పదివేలు- ఆసంఖ్యలోదశాంశము హోమము వేయి- ఆసంఖ్యలోదశాంశము బ్రాహ్మణ భోజన

శ్లో॥ దీనాంధకృపణానాంచ గూన్భోజయేదన్నకాం క్షిణః । లబ్ధ్వాప్రసాదం విప్రాణాం స్వయం భుంజీతబంధుభిః॥

తా॥ దీనులకును గుడ్డివాండ్రకును కుంటివాండ్రకు అన్నముం గోరువారికిని భోజనముపెట్టిబంధువులతోగూడు కొని బ్రాహ్మణప్రసాదమును భోజనము జేయవలెను.

శ్లో॥ యాచైవంకురుతే నారీ తస్యాఃపుణ్యఫలంశృణు। ఆవాచ్యాన్యపిపాపాని రహస్యేనకృతానిచ। నశ్యంత్యేతానిసర్వాణి వ్రతస్యాస్యప్రభావతః॥

తా॥ యేస్త్రీ ఈప్రకారముగ నీవ్రతము జేయుచున్నదో ఆమెయొక్క పుణ్యఫలమును చెప్పుచున్నాను.వినుము - వాక్కుచేత చెప్పశక్యముగానట్టియును రహస్యముగా జేయబడ్డట్టిసమ స్త పాపములునశించిపోవుచున్నది.

శ్లో॥ చండాలగామినీవాపి తథాశూద్రాభిమర్శితా। పితృష్వసూ మాతులభార్యాత్రిపుత్రజామాతృసంగతా। బాలఘ్నీ

. . . .

పాపీరజస్సంకరకారిణీ। వహ్నిదాగరదాచైవనిత్యంవాప్రి
యవాదినీ।పత్యౌజీవతియానారీవ్యభిచారీభవేత్సదా । ఏవ
మాదిమహాపాపైరావృతాపికులాంగనా । కృత్వాచైత
ద్వ్రతంపుణ్యంముచ్యతేనాత్రసంశయః॥

తా॥ మరియును-చండాలురతో గమనము జేసిన పాపమును శూద్రునిస్పృశించిన పాపమును పినతండ్రితోడను మేనమామతోడను అన్నగార్లతోడను పుత్రులతోడను అల్లునితోడను సాంగత్యము జేసిన దోషమును-పసిబిడ్డలను జంపిన పాపమును-జేసిన మేలుమరచిన పాపమును మాతృపితృవధ జేసిన పాపమును గోహత్య జేసిన పాపమును-దొంగతనము జేసిన పాపమును రజస్సంబంధమైన పాపమును గృహమందు నిప్పుపెట్టిన పాపమును - విషము బెట్టిన పాపమును నిత్యమును అప్రియవాక్యములను పలికెడు పాపమును - పతిజీవించియుండగా వ్యభిచారము జేయు పాపమును యీమొ

జేసినట్టయినచో సమస్త పాపముల నుండివిముక్తురా లగుచున్నది.

శ్లో॥ వ్రతానాముత్తమంచయిదం స్త్రీణామావశ్యకంత్విదం। లక్షవర్తిప్రదానేనవిష్ణోరమితతేజసః । కోటయోబ్రహ్మహత్యానామగమ్యాగమకోటయః। తత్రైవాత్యుగ్రపాపానాం కోటయోథ। సహస్రశః। నశ్యంతినాత్రసందేహోనార్యావాపినరస్య వా॥ *

తా॥ అన్నివ్రతములలో శ్రేష్ఠమగునీవ్రతము స్త్రీలకు ముఖ్యమయినది- అమితమగు తేజస్సుగలిగిన విష్ణుమూర్తికి ప్రియమగునీలక్షవర్తిదీపదానములచేత స్త్రీయొక్కగాని పురుషునియొక్కగాని కోటి బ్రహ్మహత్యదోషములును అత్యుగ్ర పాపములయొక్క కోట్లును నశించిపోవును. ఇవి యీయర్థమందుసందేహములేదు. *

శ్లో॥ కిమత్రబహునోక్తేన నానేనసదృశం వ్రతం పురుషోపి వ్రతం కృత్వా పూర్వోక్తైః పాపసంచయైః।

తా॥ ఈవ్రతవిషయమయి అనేకములగు మాటల తోనేమిప్రయోజనము- యీఅతివతిఃవ్రతముతో తుల్యముగు వ్రతములోకమందులేదు- విష్ణుమూతిఃయొక్క ఆజ్ఞవలనపురుషుఁడయినను యీవ్రతముఁజేసిన మొదలపూర్వోక్త పాపములవలనవిముక్తుఁడగుచున్నాఁడు.

శ్లో॥ ఏతత్సర్వం మయాఖ్యాతం పృచ్ఛత్యాస్తవమానదే। వ్రతంకురుసుఖంతిష్ఠ యథా తేకోచ తేమనః॥

తా ॥ మర్యాదవంతురాలనగు ఓలక్ష్మీ యీ వ్రతముయొక్క క్రమమంతయు నీకుఁజెప్పితిని నీకు యిష్టము గలిగిన యెడల యీవ్రతము జేసి సుఖముగా నుండుము,

శ్లో॥ ఇతితద్వచనంశ్రుత్వా పునఃపప్రచ్ఛలక్ష్మీ। అజ్ఞానాద్దుష్టభావాద్వావిశ్వాసోమమేహచ। ప్రత్యయార్థంతుతద్వ్రిహ్మాః ప్రత్యక్షంకురుమేధునా॥

తా ఈ ప్రకారముగ బలికిన యాజనుని యొక్క

బ్రాహ్మణశ్రేష్ఠుడ- అజ్ఞానమువలననో తమరు సెలవిచ్చిన యీ వాక్యములయందు నాకువిశ్వాసము పుట్టలేదుగనుక నాకునమ్మకము గలుగు నిమిత్తము ఈవ్రతఫలమును ప్రత్యక్షముగాకనబరుచుము.

శ్లో॥ ఇతితద్వచనంశ్రుత్వాయాజకోవాక్యమబ్రవీత్। కథం తేప్రత్యయోబ్రూయాదితితాంకరుణానిధిః॥

తా॥ మిక్కిలిదయగల యాజకుడు ఈప్రకారముగాపలికిన లక్షణయొక్క వాక్యమునువిని నీకునమ్మకము యేలాకలుగునో చెప్పుమనిపలికెను.

శ్లో॥ సాచోవాచద్విజశ్రేష్ఠం విస్మయోత్ఫుల్లలోచనా। నవవైధవ్యసంయుక్తా కుమారీభృశదుఃఖితా। అస్యాః పతిఃకథంజీవేద్వైధవ్యంనైవగచ్ఛతి। తథాకురుమహా శ్రేష్ఠదయాకమపతాంధనం॥

తా॥ అలక్షణయును ఆశ్చర్యము గలదగుచు ఆ బ్రాహ్మణుని గూర్చి పలికెను- ఈబిడ్డ దినూతక...

ఈచిన్నదాని యొక్క పతి జీవించునట్లును ఇది యెప్పటికిని వైధవ్యముపొందకుండునట్లును దయచేయవలెను- తమవంటి శాంతిపరులకు భూతదయాళుత్వమేధనముగదా.

శ్లో॥ ఇతితద్వచనంశ్రుత్వా విస్మితోయాజకోబ్రవీత్। లక్షవర్తీఫలందివ్యందిశత్వస్యైసుదాయుతా। తేనజీవేదయంనూనం బ్రహ్మహత్యప్పురాభవే । తస్మాదయం రాజయక్ష్మరోగేణచ మృతింగతః । తథాపివ్రతమాహాత్మ్యాజ్జీవితంపునరేష్యతి॥

తా॥ యాజకుండులక్షణయొక్క ఇటువంటి వాక్యము నువిని ఆశ్చర్యముపొందినవాడగుచు ఒకవాక్యము పలికెను. ఓలక్షణా! దివ్యమయిన ఈలక్షవర్తీ వ్రతమును జేసి ఫలమును ఈచిన్నదానికొరకు ఇమ్మా ఆఫలముచేత దీని యొక్క భర్త జీవించును. ఇతండుపూర్వమందుబ్రహ్మహత్య చేసినవాండు ఆపాపమువలనగలిగిన క్షయరోగముచేత మరణముబొందినవాండు. అటివాడయినను ఈవ్రతమ

(౪) (లక్షవత్తి వ్రతకల్పము.

శ్లో॥ దాపయుస్స్వహారే ధ్యాయీతం కాంస్యపాత్రం తథైవచ । జీవపత్నీ భవేదాశు సత్యమూ మర కాంతికే॥

తా॥ విష్ణుస్వరూపమయిన కాంస్యపాత్రను ఆచార్యునికొసగు ఇవ్వాలి. అందువలన ఈచిన్నది శీఘ్రము -జీవించగలిగినభర్తగలది కాగలదు.

శ్లో॥ లక్షణా వచనంశ్రుత్వా జలంస్పృష్ట్వాచ -న్యతా । లక్షవతీ వ్రతం కృత్వా దదౌ చాస్మై -నసు దా॥

తా॥ లక్షణయును ఆవాక్యమును విని ఆచమన చేసి వాక్నియతిగలదై లక్షవతీవ్రతమును జేసి ఆవ్ర తమును ఆబ్రాహ్మణునికి ఇచ్చినదాయెను,

శ్లో॥ [illegible]

(లక్ష వత్తీ వ్రత కల్పము.)

తా॥ ఈ వ్రతమునొకర్తు పుణ్యముచేత ఆదివ్న దానియొక్క పెనిమిటిదగ్గరలేచెను, అప్పుడు ఆదివ్న దానిచేతకూడ ఈవ్రతమును వయిధవ్యమును పోగొట్టుకొను చేయించినదాయెను.

శ్లో॥ ఏతత్పుణ్యప్రభావేన కుమారీ సా వశోభనా యాః స్త్రీవంజీవపత్నిబభూవబహుపుత్రకా॥

తా॥ ఈవ్రతప్రభావముచేత ఆదివ్న శుభముతోగూడుకొన్నదయి బ్రతికియున్నంతవరకు జీవించిన పెనిమిటిగలదియును- బహుపుత్రులుగలదియును ఆయెను.

శ్లో॥ తద్బాంధవాస్తదాసర్వే సుఖప్రాప్తాంచలక్షతాం। యాజకంచయివనం ప్రీత్యాజగ్మస్తే నిజమందిరం లక్షణాబాపికాభావేన భుజంగేనచసంయుతా। లక్షవత్తిః వ్రతంకృత్వా కల్పోక్తవిధిపూర్వకం। ఇహలోకే సుఖ

(లక్ష వత్తి వ్రత కల్పము.)

తా॥ అప్పుడు ఆవిప్రుదాని బంధువులును సమస్త
సులును [illegible]కుడను బ్రాహ్మణులు- లక్షగను బహు
ధనములను [illegible] గృహములకు వెళ్ళినవారైరి లక్ష
యును [illegible]గు దాసునితో గూడకొనినవైకల్ప
[illegible]విధిగా[illegible] [illegible] ఇహలోకమందు సకల సౌఖ్యముల
[illegible] అనుభ[illegible]తమందు [illegible] బొంది
దా[illegible]ను

శ్లో॥ తతస్తు మరణం ప్రాప్తో దాసస్తస్యాస్స్వకః
ప్రకృత్। మహారాజను లేజాత [illegible] [illegible]॥
[illegible]లక్ష[illegible]వత్తి సర్వలక్షణసంయుతా। [illegible]
[illegible] లాజీవపత్నీ సుపుత్రకా॥

తా॥ తరువాత దానికి[illegible]ము చేసిన దాసుడు
[illegible]తిబొందినవాడయి మహారాజ[illegible]

శీలవతియై సర్వశుభలక్షణములతో గూడుకొన్నదయి ఆ
దాసునికి పత్నియైనదాయెను.

శ్లో॥ లక్షవర్తివ్రతస్యాస్య ధారిణా ప్రకాశితా
యా। సహాయం యా దివా కుర్యాస్స స్వర్గంగచ్ఛతి నిశ్చితం॥

తా॥ ఈ లక్షవర్తివ్రతమునకు సహాయమును పు
రుషుడుగాని స్త్రీగాని చేసినట్టయితే స్వర్గలోకమును
పొందుచున్నారు॥

శ్లో॥ నారీతు తత్ఫలం ప్రాప్య సుభగా భవతి ధ్రు
వం। నరః పూర్ణఫలం ప్రాప్య విష్ణులోకే మహీయతే॥

తా॥ స్త్రీ అయినట్టయితే యీవ్రతఫలమును పొం
దిసువాసిని యయియుండి విష్ణుసాయుజ్యమును పొందగల
దు. పురుషుడైనట్టయితే విష్ణులోకమునందు సుఖముగా
నుండగలడు.

శ్లో॥ య ఇదం పుణ్యమాఖ్యానం శృణోతి శ్రద్ధ

(లక్షవత్తివ్రతకల్పము.)

తా॥ పవిత్రమయిన యీకథను శ్రద్ధతోగూడుకొన్నవాడయి ఎవడువినుచున్నాడో వాడు ఆవ్రతఫలమును బొందిపిమ్మట లోకమందుసుఖముగానుండును.

ఇతిస్కాందపురాణే

ఉమామహేశ్వరసంవాదే

లక్షవత్తివ్రతకల్పం

సంపూర్ణం॥

